## క్లుప్తంగా

### కుట్టుమిషన్ వితరణ

సత్తుపల్లి: సత్తుపల్లి లయన్స్‌క్లబ్ నిర్వాహకులు దారా కృష్ణారావు తన పుట్టినరోజు సందర్భంగా రూ.7వేలు విలువైన కుట్టుమిషన్‌ను నిరుపేద మహిళ కే.రమాదేవికి వితరణగా అందించారు. అదే విధంగా స్థానిక పిరమిడ్ ధ్యాన కేంద్రానికి రెండు సిమెంట్ బేంచీలను అందించారు. పోస్టాఫీస్‌లో దొడ్డా కృష్ణయ్య, రమా దంపతులు ఒక సిమెంట్ బేంచీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నిర్వాహకులు పెనుగొండ రమేష్, గుండు శ్రీను, మందపాటి ప్రభాకరరెడ్డి, తోట రమేష్, సత్యనారాయణ, రవి, మోహన్‌రావు, సత్యనారాయణ, విశ్వనాథం పాల్గొన్నారు.

### చెక్కు అందజేత

ముదిగొండ: మండలంలోని అమ్మపేటకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని ఊటుకూరు అశ్విత విద్యకోసం పవర్‌మెక్ కంపెనీ ఉపాధ్యక్షుడు కంభంపాటి సత్యనారాయణ అందజేసిన రూ.50 వేల చెక్కును అశ్విత తల్లి రేణుకకు సీపీఎం నాయకుడు మర్లపాటి వెంకటేశ్వరరావు, నాయకుడు రావులపాటి స్వరాజ్ బుధవారం అమ్మపేటలోని తమ నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపయ్య, వెంకటేశ్వరరావు, యాలాద్రి, లక్షణ్, రామారావు, గురువయ్యలు పాల్గొన్నారు.

### ఓటర్లకు మద్యం, నగదు పంపిణీ ?

ఎర్రుపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరుతూ ఓటర్లకు మద్యం, నగదు జోరుగా పంపిణీ చేశారని తెలిసింది. అధికార బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు రూ.500లు, ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు రూ.2వేలు పంపిణీ చేశారనే ప్రచారం గ్రామాల్లో బహిరంగంగా వినిపించింది. ఓటు తమ పార్టీ అభ్యర్థులకే వేయాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి నగదు, మద్యం పంపిణీ చేశారని సమాచారం. బీఆర్ఎస్ అభ్యర్థి తరఫున ఓటర్లు ఆశించిన మేరకు లబ్ధి అందలేదని తెలుస్తోంది. దీంతో ఓటర్లకు నాయకులు, కార్యకర్తలు నచ్చచెప్పుకుని పంపిణీ చేశారనే వినికిడి. కాగా గ్రామాల నుంచి జీవనం కోసం వెళ్లిన పలువురు యువత ఓటు కోసం సొంత గ్రామాలకు చేరుకున్నారు.





వైరా పంపిణీ కేంద్రంలో పోలింగ్ సామగ్రితో సిబ్బంది

# నేడే పోలింగ్

- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు
- పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామగ్రి
- బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ బలగాలు
- ఎన్నికలు సజావుగా నిర్వహించాలని అధికారుల సూచనలు

**అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరగనున్న ఎన్నికలకు సంబంధించి అన్ని మండలాల్లో పోలింగ్ ఏర్పాట్లు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బంది మండలాల్లోని పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సామగ్రితో చేరుకున్నారు. పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్నిపార్టీలు పోలీసులకు సహకరించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 7గంటలకు ప్రారంభమై సాయంత్రం 5గంటలకు వరకు కొనసాగుతుంది. పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ సందర్శించారు. ఎన్నికల, పోలీస్ సిబ్బందికి తగిన సూచనలు చేశారు.**



వైరాలో బందోబస్తు పరిశీలిస్తున్న ఏసీపీ రహమాన్



కారేపల్లి: పోలింగ్ కేంద్రంలో..



వైరా: బస్సులో వెళ్తున్న పోలింగ్ సిబ్బంది

### మధిర నియోజకవర్గంలో..

మధిర: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఖాజీపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం నుంచి సిబ్బంది పోలింగ్ మెటీరియల్‌తో బుధవారం వారి పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. మధిర నియోజకవర్గంలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాలు ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా 44 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వాటి పరిధిలో 95 బూత్‌లు ఉన్నాయి. సాధారణ పోలీసు సిబ్బందితోపాటు ఈ కేంద్రాల్లో సీఆర్పీఎఫ్ సిబ్బంది 60 మంది, ఒరిస్సా స్పెషల్ ఫోర్స్ సిబ్బంది 130 మంది ఉన్నారు. 268 ఈవీఎంలతో పాటు అదనంగా 40 ఈవీఎంలను అందుబాటులో ఉంచారు. ఈ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు 25 రూట్లుగా విభజించారు. ఎన్నికల సిబ్బందితోపాటు ఎన్నికల సామగ్రిని తరలించేందుకు 75 బస్సులను ఏర్పాటు చేశారు. వాటికి రూటు ఇన్‌చార్జ్‌లను 25 మందిని ఏర్పాటు చేశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ సందర్శించారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గణేష్, మధిర సీఐ జాటోత్ వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లిలో అధికారులకు సూచనలు చేస్తున్న కేంద్ర ఎన్నికల పరిశీలకులు సత్యేంద్ర సింగ్



మధిర: డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పర్యవేక్షిస్తున్న సీఐ జాటోత్ వసంత్‌కుమార్



తల్లాడ: కుర్నవల్లిలో ఈవీఎంలతో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది



మధిర: మాటూరు కేంద్రానికి చేరుకున్న ఉద్యోగులు



కొణిజర్ల: తనికెళ్లలో పోలింగ్ కేంద్రానికి చేరుకుంటున్న పోలింగ్ సిబ్బంది



సత్తుపల్లి రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రి సరిచూసుకుంటున్న అధికారులు

**నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు..**

| నియోజకవర్గం | ఓటర్లు | పురుషులు | స్త్రీలు | ఇతరులు |
|---|---|---|---|---|
| సత్తుపల్లి | 2,43,118 | 1,18,885 | 1,24,225 | 08 |
| మధిర | 2,21,326 | 1,07,111 | 1,14,206 | 09 |
| వైరా | 1,93,069 | 94,057 | 99,005 | 07 |

**పోలింగ్ కేంద్రాల వివరాలు..**

| నియోజకవర్గం | పోలింగ్ కేంద్రాలు | సిబ్బంది | బరిలో అభ్యర్థులు | పోలీస్ బలగాలు |
|---|---|---|---|---|
| సత్తుపల్లి | 292 | 1,284 | 23 | 584 |
| మధిర | 152 | 1072 | 15 | 790 |
| వైరా | 252 | 1,124 | 12 | 300 |

### వైరా నియోజకవర్గంలో....

వైరా: వైరాలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రిని పోలింగ్ సిబ్బంది అధికారుల పర్యవేక్షణలో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లారు. వైరా నియోజకవర్గంలోని వైరా, కొణిజర్ల, ఏన్కూరు, కారేపల్లి, జూలురుపాడు మండలాలు ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా 252 పోలింగ్ కేంద్రాలకు గాను 22 రూట్లుగా ఎన్నికల అధికారులు విభజించారు. మొత్తం సిబ్బంది 1,124 మంది ఎన్నికల విధుల్లో పాల్గొనగా.. వీరితో పాటు మరో 300 మంది సీఆర్‌పీఎస్ బలగాలు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

### సత్తుపల్లి నియోజకవర్గంలో..

సత్తుపల్లిటౌన్: స్థానిక జ్యోతినిలయం కేంద్రంలో ఎన్నికల సామగ్రిని బుధవారం పోలింగ్ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించారు. నియోజకవర్గంలోని సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ మండలాలు ఉన్నాయి. నియోజకవర్గాన్ని 27సెక్టార్లుగా చేయగా 56మంది మైక్రో అబ్జర్వర్లు, 20మంది వెబ్ కాస్టింగ్ సిబ్బందిని పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి అశోకచక్రవర్తి అధికారులను ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లను కేంద్ర ఎన్నికల పరిశీలకులు సత్యేంద్రసింగ్, శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, డీసీపీ కుమారస్వామి, ఏసీపీ రామానుజం, నోడల్ అధికారిణి కే.సుజాత, రవాణా శాఖ అధికారి మనోహర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### తనికెళ్ల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



తనికెళ్ల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్


కొణిజర్ల: తనికెళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆదర్శ మహిళా పోలింగ్ కేంద్రాలను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. సిబ్బందికి భోజన వసతి, పోలింగ్ కేంద్రంలో లైటింగ్, సీసీ కెమెరాలు పరిశీలించారు.




ముదిగొండ: వెంకటాపురంలో..



తనికెళ్లలోని మహిళా ఆదర్శ పోలింగ్ కేంద్రం




మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

రవికుమార్ - 99499 27792
ఎన్. జయరాజు - 96528 68642